# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




## జూబ్లీహిల్స్‌లో జోరుగా ప్రచారం

- బట్టలు ఇస్త్రీ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

2


సంపుటి : 01 | సంచిక : 46 | వరంగల్ | బుధవారం, 29 అక్టోబర్ 2025 | పేజీలు : 04


### స్పోర్ట్స్ స్కూల్, స్టేడియం

# ఏర్పాటు చేయాలి

- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**పాలకుర్తి వాణి, హనుమకొండ :** జిల్లాలో తాత్కాలిక ప్రాతిపదికన జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో స్పోర్ట్స్ స్కూల్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. జాతీయ రహదారి 163కి అనుకోని హన్మ కొండ జిల్లా ఉనికిచర్ల గ్రామం వద్ద అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మాణంపై యూత్ అడ్వాన్స్ మెంట్, టూరిజం కల్చర్ అండ్ స్పోర్ట్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జెయేష్ రంజన్, వీసి &ఎండి స్పోర్ట్స్ అథారిటీ సోని బాలదేవితో హైదరాబాద్ లోని సచివా లయం లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. హన్మకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తాత్కాలిక ప్రాతిపదికన స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు కు అవసర మైన అన్ని వసతులు ఉన్నాయని తెలిపారు. క్రీడాకారులకు ఇండోర్, అవుట్ డోర్ క్రీడా మైదానాలు, ట్రాక్స్ ఏర్పాటుకు సరిపడా స్థలం కూడా ఉందన్నారు. ఇలాంటివి నిర్మాణాలు జరిగితే యువతకు భవిష్యత్తులో క్రీడా పరంగా న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.



# పోలీసులు.. ప్రజల శ్రేయోభిలాషులు

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేస్తున్న పోలీసులు ప్రజల శ్రేయో భిలాషులని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్య క్రమాలలో భాగంగా గాయత్రీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ ను మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడు తూ.. తమ కుటుంబ క్షేమం కన్నా.. సమాజ క్షేమం కోసం నిరంతరం శ్రమించేది పోలీసులు మాత్రమేనని, పోలీసులను మీ స్నేహితులుగా భావించాలన్నారు. ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను మరువద్దని తెలిపారు. డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండేరి చేతన్, సిఐ సత్యనారాయణ, ఎస్.ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# సరోజిని నగర్‌లో యశస్విని రెడ్డి ప్రచారం

■ **బట్టలు ఇస్త్రీ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే**



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల వేళలో కాంగ్రెస్ ప్రచారం కొత్త ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవాలని కోరుతూ బోరాబండా డివిజన్‌లోని సరోజిని నగర్ ప్రాంతంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ప్రచారం చేపట్టారు. స్థానిక ప్రజల్లో ఆమె విశేష ఆకర్షణగా నిలిచారు. బట్టలు ఐరన్ చేస్తూ, ప్రజలతో కలిసిపోతూ, వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన జూబ్లీహిల్స్ ప్రజలందరికీ నేను ఒక్క మాట చెబుతున్నా కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షం, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయ్యాక రాష్ట్రం అభివృద్ధి పరంగా దూసుకుపోతుందన్నారు. సరోజిని నగర్ వీధుల్లో అమ్మ చేయి గుర్తు మన గుండె గుర్తు, నవీన్ యాదవ్ గెలుపే మన గెలుపు అంటూ నినాదాలు మార్మోగాయి.





# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** కొడకండ్ల ఉన్నత పాఠశాలలో 200304 లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ సహచర మిత్రులు ఎవరు ఏ ఆపదలో ఉన్న ఆదుకోవాడానికి గత కొన్నేళ్లుగా ముందుంటున్నారు. మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన జిన్న రామానుజం (38) ఇటీవల ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు రూ. 19,500 సేకరించి ఆఆయా నగదు ను మంగళవారం మిత్రుడి భార్య జిన్న రమకు అందజేశారు. బాల్య మిత్రులు మహేందర్, షన్ను, మహేందర్, ఎండీ షన్ను, శ్రావణ్, నాగరాజు, కృష్ణ, పూలమ్మ, రాము, సమ్మయ్య, జంపయ్య, మల్లయ్య, అశోక్, శైలజ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ తనిఖీలు

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ పోలీసులు మంగళవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. జాగిలాల సహాయంతో అనుమానిత వ్యక్తులు, వారి బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ సతీశ్ సూచించారు. ఈ తనిఖీల్లో ఆర్.ఐ శివ కేశవులు, ఆర్.ఎస్.ఐలు పూర్ణ, మనోజ్, నాగరాజు తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు బాగా చదవాలి : కలెక్టర్

**పాలకుర్తి వాణి, జనగామ :** విద్యార్థులకు ప్రభుత్వం ఉన్నత మైన చదువు, మెరుగైన పౌష్టికాహారం అందిస్తున్నదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. లింగాలఘణపూర్ లోని కేజీవీబీ విద్యార్థులకు మంగళవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా ట్రంకు పెట్టెలను పంపిణీ చేశారు. లెక్టర్ మాట్లాడుతూ.. ట్రంకు పెట్టెలలో ఎవరి వస్తువులు వారు సపరేట్ గా, భద్రంగా పెట్టుకోవచ్చాన్నరు. పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశిస్తూ.. చక్కగా ఒక ప్లాన్ ప్రకారంగా ప్రిపేర్ కావాలన్నారు. అనంతరం విద్యార్థులకు హెల్త్ కార్డులు అందజేశారు. బెడ్ షీట్లు, దుప్పట్లను పంపిణీ చేశారు. నెల్లూట్ల లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. కార్యక్రమాలలో తహసీల్దార్ రవీందర్, జీసీడివో గౌసియా, స్పెషల్ ఆఫీసర్ , ప్రభుత్వ బడుల దాత గంట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





# పాలకుర్తి పీఎస్‌లో ఓపెన్ హౌస్

■ **హాజరైన సుధా స్కూల్ విద్యార్థులు...**

■ **పోలీసుల విధులు, త్యాగాలపై విద్యార్థులకు అవగాహన**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ నిర్వహించారు. మండల కేంద్రంలోని సుధా హైస్కూల్ విద్యార్థులు హాజరుకాగా.. సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సైలు పవన్ కుమార్, లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్ విద్యార్థులకు పోలీస్ ఫంక్షన్ గురించి వివరించారు. వైర్లెస్ విధాన కమ్యూనికేషన్, సైబర్ క్రైమ్, డ్రంక్ అండ్ డ్రైవ్, షీ టీమ్, డయల్ 100, డ్రగ్స్ నిర్మూలన, ట్రాఫిక్ రూల్స్ తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు సోమిరెడ్డి, రవీందర్, సంపత్ కుమార్, కానిస్టేబుళ్లు యాకన్న, రాజ్ కుమార్, అశ్విని, ప్రశాంత్, రోహిత్ సుధా స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే యశస్వి రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, కొడకండ్ల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఝాన్సీ యశస్వి రెడ్డి సేవా కార్యక్రమాలు ప్రతి కుటుంబం వరకు చేరాలని అన్నారు. గ్రామ యూత్ నాయకులుమన ప్రజా ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథకాలనుప్రజలకు , అర్థమయ్యే విధంగా వివరిస్తూ, పార్టీ బలోపేతం కో సంఅహర్నిశలు కృషి చేయాలని సూచించారు, రానున్న స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి అనే లక్ష్యంతో ముందుకు సాగాలని



పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసురం రవిందర్, కొడకండ్ల మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, ఏఎంసీ డైరెక్టర్ బత్తుల వెంకన్న, టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మసురం మనోహర్, టౌన్ యూత్ అధ్యక్షులు గఫూర్, పల్లె అనిల్. అందే హరీష్, యూత్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట, దామోదర్, పల్లె కిరణ్, బోల్లి శ్రీశైలం, సీనియర్ నాయకులు ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు రాయపురం ఉప్పలయ్య, కట్ట నరసింహ, నాయన కనకయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీసోమేశ్వరాలయంలో కార్తీక దీపాలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా పాలకుర్తి లోని పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి కార్తీక దీపోత్సవం వైభ వంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. దీపోత్సవంలో పాల్గొన్న మహిళలకు తాంబూలం, ప్రసాదం వాయినంగా అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది ముంజ రాములు,భక్తులు పాల్గొన్నారు.



పాలకుర్తి వాణి

3

epaper.palakurthivani.com

మన పల్లె.. మన ముచ్చట్లు | బుధవారం, 29 అక్టోబర్ 2025







# హరీశ్‌రావుకు పలువురి పరామర్శ

**పాలకుర్తి వాణి, సిద్దిపేట :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన నేత తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం ఉదయాన్నే స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు హైదరాబాదులోని వారి నివాసానికి వెళ్లి సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.



# మాజీ ఉప రాష్ట్రపతిని కలిసిన బమ్మెర యువకుడు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా సీసీ కెమెరా టెక్నిషయన్ ట్రైనింగ్ లో జనగాం జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామాలు చెందిన మారం రాజశేఖర్ పాల్గొంటున్నాడు . ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యక్రమానికి హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మర్యాదపూర్వకంగా కలుసుకున్నాడు. యువతలో ఉన్న ఉత్సహం, నేర్చుకోవాలనే తపనను వెంకయ్య నాయుడు అభినందించారు. స్వయం ఉపాధి ద్వారా ఆత్మ నిర్భరత సాధించాలని పిలుపునిచ్చారు. రాజశేఖర్ కు అరుదైన అవకాశాన్ని జీవితంలో మర్చిపోని సంఘటనని అన్నారు.



# ఎల్లమ్మ గుడిలో కార్తీక దీపోత్సవం

**పాలకుర్తి వాణి, జనగామ:** కార్తీక మాసం పురస్కరించుకొని జనగామ జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కార్తీక దీపాలంకరణను 108 దీపాల అలంకృతితో ఏర్పాటు చేసిన నందీశ్వర శివున్ని భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి దీపాల ఒత్తులు వెలిగించారు. ఆలయ ప్రాంగణంలో అమ్మవారిని దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పూజారి మాట్లాడుతూ కార్తీక మాసం విశిష్టతను భక్తుల వివరించారు. దేవాలయ ప్రాంగణం హర హర మహాదేవ శంభో శంకర.....ఓంకార నాదంతో మార్మోగిపోయింది. పూజ అనంతరం భక్తులు తీర్థ



ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పూజలో కూర్చున్న దంపతులు దూడల రమేష్ శోభారాణి భక్త బృందం లగిశెట్టి పద్మావతి, దూడల నిషిత, తూముకుంట్ల వెంకట నర్సింహా రెడ్డి, పెండ్లి సత్తిరెడ్డి, దోసపాటి శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు, గట్టు రాధాకృష్ణ, అయిత జయ రాములు, లకావత్ స్వామి, అనంతరాములు, రాంచంద్రారెడ్డి, తూముకుంట్ల విజయ, పోగుల కవిత,దోసపాటి శ్రీలక్ష్మి, కన్న జ్యోతి, మాదారపు కల్పన, ఆలేటి పద్మ,సంబోజు జ్యోతి,కందాటి సునీత, గూడేల్లి సంధ్య,బోగ మౌనిక, భాగ్యలక్ష్మి, స్వర్ణలత,నిరోషా పాల్గొన్నారు.



# నవీన్ యాదవ్ గెలుపు కోసం ఝాన్సీ రెడ్డి డోర్ టు డోర్ ప్రచారం

పాలకుర్తి వాణి, హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించాలనే లక్ష్యంతో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడా డివిజన్ పరిధిలో డోర్ టు డోర్ నిర్వహించారు. ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలతో మాట్లాడిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి.. జూబ్లీహిల్స్ అభివృద్ధి కొనసాగాలంటే ప్రజలతో మమేకమై పనిచేసే నాయకుడు నవీన్ యాదవ్ గెలవాలి అవసరమన్నారు.



## బీఆర్ఎస్ నేత పాడే మోసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి వాణి, పెద్ద వంగర:** మండలంలోని చిన్నవంగర గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పాకనాటి సోమారెడ్డి మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి దహన కార్యక్రమంలో పాల్గొన్నారు. పాడే మోసారు.



## గురుకులాన్ని తనిఖీ చేసిన హనుకొండ కలెక్టర్

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** హనుమకొండ జిల్లా గూడెప్పాడ్ వద్ద ఉన్న ఆత్మకూరు మండలం పెద్దాపూర్ కు సంబంధించిన మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 8,9,10వ తరగతుల విద్యార్థినులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. వారి విద్యా ప్రగతిని, పాఠశాల వసతులను గురించి విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలోని కిచెన్ షెడ్ ను పరిశీలించి వంట నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341